



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి :04 సంచిక : 360 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ మంగళవారం జులై 29 2025


## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం

# సింగపూర్‌తో కలసి పనిచేస్తాం:

**-సింగపూర్ లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తదితరుల పర్యటన**

**-నైపుణ్యాభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం -కీలక ప్రసంగం చేసిన నారా లోకేశ్**

వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సాంకేతిక యుగంలో సంప్రదాయ విద్యా విధానం సరిపోదని, నాలుగో పారిశ్రామిక విప్లవం కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాలను కూడా కోరుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ లో 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, డైనమిక్ వాతావరణంలో సవాళ్లను స్వీకరించే, నూతనన అంశాలను ఆవిష్కరించే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు అవసరమని ఉద్ఘాటించారు.

2




## ఇందిరమ్మ రాజ్యంలో

# ఇంటింటికీ మద్యం

**-మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్**

**-ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని విమర్శ**

**-నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని ఆగ్రహం**

2

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఇప్పటికీ జగన్ మారలేదు...

### కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నారు

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. తన ఐదేళ్ల పాలనలో ఏపీ భవిష్యత్తును నాశనం చేసిన జగన్... ఇప్పుడు రాష్ట్రానికి దిగ్గజ కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నాడని మండిపడ్డారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తుంటే, వాటిని అడ్డుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పిల్ల సైకోల దుష్ప్రచారం శ్రుతి మించుతోందని అన్నారు.



తమ కుంభకోణాల భాగోతాలను కప్పిపుచ్చుకోవడం వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం చేపట్టారని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు చెప్పినా వీళ్ల బుద్ధి మారడం లేదని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి-సంక్షేమం చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు.

## గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు

# సహకరించండి:

**-సింగపూర్ మంత్రితో సీఎం చంద్రబాబు**




2

**-సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ**

**-విశాఖ పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ మంత్రికి ఆహ్వానం**

**-ఏపీలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్**

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు.

## ఇళయరాజాకు సుప్రీంకోర్టులో

# చుక్కెదురు !

**-సోనీ సంస్థతో ఇళయరాజా సంస్థ ఐఎంఎంఏకు వివాదం**

**-ఐఎంఎంఏ బదిలీ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు**

**-బాంబే హైకోర్టులోనే కొనసాగనున్న కాపీరైట్ వివాదం**



2

## విజయవాడ మెట్రోకు

# టెండర్లకు ఆహ్వానం

ఇక ఏపీలోనూ మెట్రో రైలు కూత వినిపించనుంది. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో మెట్రో రైలు వ్యవస్థల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే విశాఖ మెట్రోకు టెండర్లు పిలవగా... తాజాగా, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు ఆహ్వానించారు. ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఈ మేరకు ఈపీసీ విధానంలో టెండర్లకు ఆహ్వానం పలికింది.ఇందులో భాగంగా 32 మెట్రో స్టేషన్లు, ఒక అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో తొలి దశలో రెండు కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో భాగంగా నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు పనులు చేపడతారు. కారిడార్-1లో 4.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-2లో బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపడతారు. తొలి దశలో భాగంగా మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం జరగనుంది.



## సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు

# న్యాయం జరగాలి

**-బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు**

**-పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి**

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ దేవానంద్ ప్రమాణం



జస్టిస్ దేవానంద్ ప్రమాణం

# వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సాంకేతిక మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నామని, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలకాలని, పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, వ్యవస్థాపకతపై సింగపూర్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

సింగపూర్ నుంచి పాఠాలు: నిరంతర అభ్యాసం మరియు నైపుణ్య విశ్వవిద్యాలయాలు

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉందని లోకేశ్ ప్రశంసించారు. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (%చీఖ%), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ (%ూఖూూ%) వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. %చీఖ%లో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, %ూఖూూ%లో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టి సారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం: నైపుణ్య అంతరాన్ని తగ్గించడం

సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ-విద్యా రంగ సహకారం ముఖ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ (%ూవీఖ%), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ (%ూఖుణ%) వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయని, విద్యార్థులు విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ-విద్యారంగ కన్సార్టియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి %ూవీఖ, ూఖుణ%లతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

నైపుణ్యాభివృద్ధి మిషన్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు

సింగపూర్‌లోని స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఉద్భవిస్తున్న సాంకేతికతలు వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ ప్రకటించారు.

ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్. రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్‌ఎస్ జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్లు చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సహాకరించండి:

పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని సీఎం కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు.

**గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తి**

ఏపీలో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ సీఎంకు తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి సీఎం చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మంత్రాలయం ఎం ఈ ఓను సస్పెండ్ చేయాలి

## -స్లెట్ ప్రైవేట్ పాఠశాలపై బంధు ప్రీతి చూపిస్తున్న ఎంఈఓ

## - ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘం నాయకులు

అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం మండలంలో ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ మొయినుద్దీన్ ను సస్పెండ్ చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది ఆర్ ఏ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ మంత్రాలయంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో కొన్ని స్లేట్ పాఠశాల గ్లోబల్ జీనియస్ పరిమళ పాఠశాల ఈ పాఠశాలలకు సరైన అనుమతులు లేకపోయినా సరైన అనుమతులు ఉన్నాయని పాఠశాలలను నడిపించడం జరుగుతుంది దీనిని బట్టి చూస్తే ఎంఈఓ పాఠశాల యాజమాన్యాల దగ్గర ముడుపులు పుచ్చుకుంటున్నట్లు తెలుస్తుంది జీనియస్ గ్లోబల్ పాఠశాలల్లో నవోదయ గురుకుల సైనిక కోచింగ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజు లు వసూలు చేయడం జరుగుతుంది ఈ కోచింగ్ సంబంధించి ఈ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కల్పించడం జరిగింది స్లేట్ పాఠశాలలో అయితే ఎక్స్ట్రా ఆక్టివిటీస్ పేరుతో అధిక వసూళ్లు ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది ఇవే కాకుండా దీనికి అదనంగా బుక్స్ యూనిఫామ్ యాక్టివిటీస్ పరీక్షల ఫీజు పేరుతో వేలకు వేలు తల్లిదండ్రుల ముక్కు పిండి వసూలు చేయడం దారుణమని పాఠశాల రవాణాకు సంబంధించినటువంటి బస్సుల విషయంలో పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో వేస్లలో ఒక



గొర్రెల మందల ఎక్కించుకోవడం జరుగుతుంది దీనిని ప్రశ్నించాల్సినటువంటి ఎంఈఓ ప్రశ్నించకుండా వారు ఇచ్చే ముడుపులకు ఈయన లొంగిపోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనాపై విద్యాధికారులు దీనిని గమనించి విచారణ జరిపి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

# వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చిక్కాలకు నామవరం వైసిపి శ్రేణుల అభినందనలు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును మండలంలోని నామవరం గ్రామ శాఖ వైసీపీ నాయకులురామాల శ్రీను,గదుల లోవరాజు ల ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పుష్పగుచ్చాలతో అభినందించారు.మండలంలోని పెంటకోటలో గల తన స్వగృహం వద్ద సోమవారం ఆయన్ను కలిసిన నామవరం గ్రామశాఖ వైసిపి నాయకులు రామాల శ్రీను,గదుల లోవరాజు సహా ఆ పార్టీ శ్రేణులు అభిమాన నేత చిక్కాలకు పుష్పగుచ్చాలు అందజేసే శాలువాతో ఘనంగా సన్మానించారు.రాష్ట్ర వైసీపీ నేత చిక్కాలను అభినందించిన వారిలో నామవరం గ్రామ శాఖ వైసీపీ శ్రేణులుదేవర చిన్న,పల్లా చక్రారావు,దకార ప్రసాద్,చందక విఙ్ఞేశ్వరావు,కోర్ని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# ఇళయరాజాకు సుప్రీంకోర్టులో చుక్కెదురు !

సంగీత సమ్రాట్ ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన సంస్థ ‘ఇళయరాజా మ్యూజిక్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్’ (ఐఎంఎంఏ) దాఖలు చేసిన బదిలీ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది.

సోనీ మ్యూజిక్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బాంబే హైకోర్టులో దాఖలు చేసిన కాపీరైట్ ఉల్లంఘన కేసును మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఐఎంఎంఏ కోరింది. అయితే, సోనీ ముందుగా బాంబే హైకోర్టులో కేసు వేసినందున ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ బదిలీని నిరాకరించింది. దీంతో, ఈ కాపీరైట్ వివాదం బాంబే హైకోర్టులోనే కొనసాగనుంది.

**సోనీ మ్యూజిక్ ఆరోపణలు**

ఐఎంఎంఏ తమ 536 టైటిల్ ఆల్బమ్‌లలో కనీసం 228 ఆల్బమ్‌లను మూడో పక్షంతో స్ట్రీమింగ్ చేయడం ద్వారా కాపీరైట్ ఉల్లంఘనలకు పాల్పడిందని సోనీ మ్యూజిక్ ఆరోపించింది. ఈ ఉల్లంఘన 2021 డిసెంబరులో తమ దృష్టికి వచ్చిందని, ఆ తర్వాత 2022లో కేసు దాఖలు చేశామని సోనీ తెలిపింది. తమ పాటలపై రాయల్టీ హక్కులు క్లెయిమ్ చేయకుండా ఐఎంఎంఏను నిషేధించాలని సోనీ కోరుతోంది.

ఐఎంఎంఏ తన వాదనలో సోనీ “తప్పుడు అత్యవసర పరిస్థితి” సృష్టిస్తోందని పేర్కొంది. ఇళయరాజా రచనలు 2015 నుంచి ‘ట్రెండ్ లౌడ్ డిజిటల్’ ద్వారా పంపిణీ చేయబడుతున్నాయని, ఈ విషయం సోనీకి తెలుసని తెలిపింది.

మద్రాస్ హైకోర్టులో ఇళయరాజా కేసు

ఇళయరాజా మద్రాస్ హైకోర్టులో ఎకో రికార్డింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌పై 310 పాటల కాపీరైట్‌లపై తన హక్కులను క్లెయిమ్ చేస్తూ కేసు వేశారు. అయితే, ఈ పాటల హక్కులు ఎకో నుంచి సోనీకి బదిలీ అయ్యాయి. మద్రాస్ హైకోర్టు ఎకోను సౌండ్ రికార్డింగ్‌ల చట్టపరమైన యజమానిగా గుర్తించినప్పటికీ, ఇళయరాజాకు తన రచనలపై నైతిక హక్కులు (మోరల్ రైట్స్) ఉన్నాయని తీర్పునిచ్చింది.

# ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ దేవానంద్ ప్రమాణం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఉదయం హైకోర్టులో ఆయనతో ప్రమాణం చేయించారు. జస్టిస్ దేవానంద్ హైకోర్టులో నాలుగవ స్థానంలో కొనసాగుతారు. ఆయన పదవీకాలం 2028 ఏప్రిల్ 13 వరకు ఉంది. కాగా, జస్టిస్ బట్టు దేవానంద్ రాకతో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29 కి చేరింది.

జస్టిస్ బట్టు దేవానంద్ ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా గుడివాడ టౌన్ లో 1966 లో జన్మించారు. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి బీఏ, లా కాలేజీ నుంచి న్యాయవాద పట్టా అందుకున్నారు. విద్యార్థుల సంఘం నాయకుడిగానూ వ్యవహరించారు. 2006 లో బార్ కౌన్సిల్ సభ్యుడిగా సేవలందించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం

గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని దుయ్యబట్టారు. నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ మేరకు ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఆయన పోస్టు పెట్టారు.

“నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్.

ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి” అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు

# తుంగభద్ర నది ప్రవాహాన్ని పరిశీలించిన అధికారులు

అక్షర విజేత మంత్రాలయం

ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వెనుక భాగంలో ఉన్న తుంగభద్ర నది ప్రవాహాన్ని మంత్రాలయం ఎమ్మార్వో రమాదేవి,సీఐ రామాంజులు, ఎస్సైలు శివాంజల్,మాధవరం ఎస్సై విజయ్ కుమార్ తన సిబ్బందితో పరిశీలించారు. శనివారం ఉదయం తుంగభద్ర డ్యామ్ నుండి గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుంది. తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదిలోకి భక్తులను అనుమతించదని తమ సిబ్బందికి, శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారు. భక్తులు శ్రీమఠం వారు ఏర్పాటు చేసిన షవర్ల ద్వారానే స్నానాన్ని ఆచరించాలని తెలిపారు.అంతేకాకుండా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న మైకుల ద్వారా భక్తులకు, గ్రామస్తులకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేయించారు. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది కు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ భీమయ్య,శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

అక్షరవిజేత., ఏలూరు:–
ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.
సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు భానుప్రతాప్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎమ్. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగంగా పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని దానితోపాటు వారి మన్ననలు పొందవచ్చున్నారు. పోలీస్ శాఖకు సంబంధించి అందిన అర్జీలను చట్టపరిధిలో తగు న్యాయం చేయాలన్నారు
అందిన అర్జీలలో కొన్ని
కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన చలమలశెట్టి గోపిమనోహర్ అర్జీనిస్తూ కోరుకొల్లు సహకార సంఘం నుంచి పిఎఫ్ కాంట్రిబ్యూషన్ ఇప్పించాలని కోరారు. టి. నర్సాపురం మండలం తెడ్లంకు చెందిన దండు వెంకటరామకృష్ణంరాజు అర్జీనిస్తూ తమ భూమిని సబ్ డివిజనల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం కె.జగ్గవరం కు చెందిన ఘంటా సత్యనారాయణ అర్జీనిస్తూ తమ వ్యవసాయభూమి రికార్డు ప్రకారం సర్వేచేయించి హద్దులు నిర్ణయించాలని కోరారు. కలిదిండికి చెందిన చావలి లక్ష్మి అర్జీనిస్తూ తన భర్త మరణించినందున తన పోషణ నిమిత్తం వింతంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. పెదవేగి మండలం కూచింపూడి , రామశింగవరం గ్రామానికి చెందిన గారపాటి మరియన్న అర్జీనిస్తూ పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు.



నూజివీడు మండలం మోకసనరసన్నపాలెం గ్రామానికి చెందిన గుండపునేని వెంకటరత్నం అర్జీనిస్తూ తమ సరిహద్దుపొలం వ్యక్తి తమ భూమిని ఆక్రమించుకున్నాడని, మాకు చెందవలసిన భూమిని ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం మధ్యాహ్నపువారి గూడెం గ్రామానికి చెందిన గొల్లపల్లి నాగమణి అర్జీనిస్తూ తనకు బైపాస్ సర్జరీ జరిగిందని, డయాలసిస్ కూడా చేయించుకుంటున్నానని ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున దృష్ట్యా పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు.
కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు



# రాష్ట్ర వైసిపి నేత చిక్కాలను అభినందించిన ఆటో యూనియన్ సభ్యులు

**అభిమాన నేత చిక్కాల ను శాలువాతో సన్మానించిన జై భవాని ఆటో యూనియన్ సభ్యులు**

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును మండలంలోని జై భవాని ఆటో యూనియన్ ప్రతినిధులు నల్లమాటి అర్జున్,వెన్నపు నూకరాజు ల ఆధ్వర్యంలో ఆ యూనియన్ సభ్యులు పుష్పగుచ్చాలతో అభినందించారు.మండలంలోని పెంటకోటలో తన స్వగృహం వద్ద ఆయన్ను సోమవారం కలిసిన జై భవాని ఆటో యూనియన్ సభ్యులు అభిమాన నేత చిక్కాలకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.రాష్ట్ర వైసీపీ కార్యదర్శి, అభిమాన నేత చిక్కాలను అభినందించిన వారిలో జై భవాని ఆటో యూనియన్ సభ్యులు బోలిశెట్టి వీరబాబు,కర్రి శేషగిరి,కోవిరి బంగారయ్య,జిగిటాల రాజు,సంగాడ రమణ,సిరిపిన శ్రీను,బొంది గోపి తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలి.....

## -సిఐ టి యు మండల కార్యదర్శి పద్మ.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు నూకాలమ్మ తల్లి గుడి వద్ద ట్రాన్స్పోర్ట్ రంగం మండల మహాసభ సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. కోటనందూరు సిఐటియు మండల కార్యదర్శి షేక్ పద్మ అధ్యక్షత వహించారు. పదిమందితో నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. శ్రీ కరుణ సాయి ఆటో యూనియన్ నుంచి మహమ్మద్ రూఫీ అధ్యక్షులుగా , ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ఎం గణేష్ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు కార్యదర్శి షేక్ పద్మ, శ్రీకరుణ్ సాయి ఆటో యూనియన్ అధ్యక్షులు బాబురావు , మహమ్మద్ రూఫీ విద్యాసంస్థల నుంచి నానాజీ మాట్లాడుతూ హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలని , ట్రాన్స్పోర్ట్ రంగంకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ బస్సుల్లో కూడా క్లీనర్స్ ని ఏర్పాటు చేయాలని సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ విద్యా సంస్థలు ,శ్రీ సాయి విద్యాసంస్థలు, శ్రీ చైతన్య విద్యాసంస్థలు మరియు ప్రణతి విద్యాసంస్థలు శ్రీ కరుణ సాయి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ నాయుడు, జి కళ్యాణ్, ఏ వెంకటరమణ, ఈ సత్తిబాబు, ఆర్ సత్యనారాయణ, ఏ శ్రీను , జీ ప్రసన్న జి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.






# అనుమతులు లేని సీడ్స్, మందులు అమ్మితే కఠిన చర్యలు

అక్షర విజేత,ప్యాపిలి:
అనుమతులు లేని విత్తనాలు, ఎరువులు, మందులు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్యాపిలి మండల వ్యవసాయ అధికారి రాజేష్ అన్నారు . సోమవారం మండలం లోని ఫర్టిలైజర్ షాప్ ల యజమానులతో మండల కార్యాలయంలోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశం లొ వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ తాము తనిఖీలకు వచ్చినప్పుడు ఇంక్లూజన్ లేని స్టాకు షాపులలో ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ షాపుల యజమానులను హెచ్చరించారు. బయో ఎరువులు జి2, జి3 అనుమతులు లేకుండా విక్రయించరాదని తెలిపారు. అనంతరం ఫర్టిలైజర్ షాప్ యజమానులు తీసుకువచ్చిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫర్టిలైజర్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైసిపి నేత చిక్కాలను అభినందించిన ఎస్.రాయవరం వైసీపీ శ్రేణులు



అక్షర విజేత నక్కపల్లి, పాయికరావుపేట :
వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును ఎస్.రాయవరం మండల వైసీపీ నాయకులు కె.జగదీష్ ఆధ్వర్యంలో ఆ మండల పరిషత్ వైస్ ఎంపీపీ చొడిపిల్లి అప్పన్న సహా ఆ పార్టీ శ్రేణులు పుష్ప గుచ్చాలతో అభినందించారు. మండలంలోని పెంటకోటలో గల తన స్వగృహం వద్ద అభిమాన నేత చిక్కాలను కలిసిన వైసిపి నాయకులు జగదీష్,వైస్ ఎంపీపీ చొడిపిల్లి అప్పన్న సహా ఆ పార్టీ శ్రేణులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.రాష్ట్ర వైసీపీ నేత చిక్కాలను అభినందించిన వారిలో ఎస్.రాయవరం మండల వైసిపి నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాలకు వైసిపి మహిళా విభాగం ప్రతినిధుల అభినందనలు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును వైసీపీ మహిళా విభాగం ప్రతినిధులు పలువురు పుష్పగుచ్చాలతో అభినందించారు. మండలంలోని పెంటకోటలో తన స్వగృహం వద్ద సోమవారం కలిసిన ఏపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కోచార సుందరీ లత, ఆ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత,సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ ఆహ్వానిత సభ్యురాలు, నక్కపల్లి మండల వైసీపీ మహిళా విభాగం నాయకులు జనపరెడ్డి శేషారత్నం,అడపా శ్రావణి లు అభిమాన నేత చిక్కాలకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వైసిపి నేత చిక్కాల రామారావును అభినందించిన వారిలో ఆ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మెన్‌గా అవకాశం కల్పించండి

**ఏఎంసి చైర్మన్ రేసులో రెబ్బవరపు మాధవి**

కందుకూరు,
కందుకూరు నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ మహిళకు కేటాయిష్టం పట్ల ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు , కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తూ కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రెబ్బవరపు మాధవికి ఏఎంసి చైర్మెన్ గా అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు . స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడి , కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తుపెట్టుకొని అవకాశాలు కల్పిస్తుందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన తర్వాత ఎస్సీలకు కేటాయించడం ఇదే తొలిసారి కాగా అందునా మహిళలకు కేటాయించడం చూస్తుంటే చంద్రబాబు నాయుడుకు మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుని కలిసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ , ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కిలగుంట ప్రకాశం , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాదు , పూండ్ల పెంచలయ్య , కార్యనిర్వహక కార్యదర్శి గౌడపేరు ప్రసాద్ రావు , తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర బాబు , ఉలవపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్ బాబు , లింగసముద్రం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి ముసలయ్య , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , ఆలూరి ఆనందరావు , సీనియర్ నాయకులు చెరుకూరి ప్రసాదు , దారా రాజారత్నం , జడ యానాది , పందల వినయ్ కుమార్ , జనసేన నాయకులు సుమన్ తదితరులు ఉన్నారు.

# పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేయండి.

## మండల వ్యవసాయ అధికారి :రాజేష్

అక్షర విజేత,ప్యాపిలి:
పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్ అన్నారు. సోమవారం మండల కార్యాలయంలోని సమావేశ భవనంలో మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రైతు సేవ కేంద్రాల సిబ్బందికి ఆదేశించారు. అలాగే అర్హత ఉండి అన్నదాత సుఖీభవ లిస్టులో పేరు లేని రైతుల వివరాలు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రతిరోజు రైతు సేవా కేంద్రాలలో అన్నదాత సుఖీభవకు అర్హత సాధించిన లిస్టును కేంద్రాలలో ఉంచాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు .



# పైడికొండ గ్రామంలో వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలో చేరిక.....

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం పైడి కొండ లో వైకాపా మరో ఎదురు దెబ్బ యనమల సమక్షంలో సర్పంచ్ టీడీపీలో చేరిక
తొండంగి మండలంలో వైసీపీ శ్రేణులు యనమల వైపు చూస్తున్నారు.వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ చేరుతున్నారు. ఇవాళ పైడికొండ సర్పంచ్ నరిశే వీరాస్వామి వైసీపీకి గట్టి షాక్ ఇచ్చారు.ఆగ్రామ సీనియర్ నేతలు జాగు గోవిందు,మేడిశెట్టి శ్రీను,నరిశే ఫకీరురావు ఆధ్వర్యంలో సర్పంచ్ నరిశే వీరాస్వామి మరో ముగ్గురు వార్డు మెంబర్లుతో సహా వందమంది వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు.వీరందరికీ సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి,అరిగెల నర్సింహమూర్తి లతో కలిసి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పసుపు కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు.వైసీపీకి చెందిన నరిశే వీరాస్వామి,నరిశే అబ్బులు,నరిశే స్వామి,కేదారశెట్టి శ్రీను,చోడిశెట్టి రమణ,నరిశే పెత్తందొర,నరిశే అప్పారావు,నరిశే తాత,నరిశే రాఘవులు, బండారు నూకరాజు,వానపల్లి రాంబాబు,మంగం రాముడు,బోడపాటి రమణ,గాలింకి హామీలు,ఊటకూటి వరహాలు,పారేపల్లి నాగేశ్వర్రావు వైకాపా కు రాం..రాం..పలికి టీడీపీలో చేరారు.అదేవిధంగా కత్త చోడిపల్లి పేటకు చెందిన 50 మంది వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు.మండల తెలుగు దేశం అద్యక్షుడు చొక్కా అప్పారావు, సీనియర్ నేతలు మహంకాళి,కొయ్యా మల్లేష్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, సీనియర్ నేత యనమల రాజేష్ పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



# వేద స్కూల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట స్థానిక వేద స్కూల్లోవేద స్కూల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

చిలకలూరిపేట స్థానిక వేద స్కూల్లో 28-7 -25 తేదీ అనగా సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు మరియు ఉపన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్సిసి విద్యార్థులు మరియు పాఠశాల



విద్యార్థిని విద్యార్థులు నినాదాలతో సెమినార్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప . కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతి సంవత్సరం జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం దీని ఆంతర్యము ఏమిటంటే ప్రకృతి మీద ఆధారపడే మానవుడు తన భౌతిక అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేయడం తద్వారా మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాడు . వీటన్నిటికీ కారణము మన అవసరాల కోసము విచ్చలవిడిగా వాహనాలను ఆడటం వ్యవసాయ రంగంలో రసాయన కెరువులు క్రిమిసంహార మందులు అధికంగా ఉపయోగించడం పారిశ్రామిక రంగంలో వచ్చిన వ్యర్ధపదార్థాలు నీటిని గాలిని భూమిని కలుషితం చేయటం వల్ల ఈ ప్రకృతి నాశనం అవుతుంది అనే సత్యాన్ని మనము తెలుసుకున్నప్పుడే మన జీవితము సుఖ అనే సత్యాన్ని మరువకూడదు అని తెలిపారు అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి విద్యార్థులను ఉద్దేశించి తెలుపుతూ విశ్వములో జీవరాశుల మొనగడకు మూలాధారం పంచభూతాలైన భూమి గాలి నీరు నింగి నిప్పు నేల వీటిని స్వార్థ ప్రయోజనాల కోసం కలుషితం చేసి తాను తీసిన గోతిలో తానే పడి నాశనం అవుతున్నాడు. అంటే పారిశ్రామికీకరణ పేరుతో పట్టణీకరణ పేరుతో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి అనే పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నాడు చేస్తే అది మనలను రక్షిస్తుంది అనే సత్యాన్ని మరిచిపోతున్నాడు అని తెలిపారు పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ ప్రతి సంవత్సరము జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం అందులో భాగంగా ఈరోజు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించారు ప్రకృతి పరిరక్షణ అనేది మాటలతో చేతల్లో చూపించి సాధించాలి అని తెలిపారు. అలాగే మన పాఠశాల ప్రిన్సిపాల్ పి. డేనియల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రకృతి పరిరక్షణ అనేది సమిష్టి కృషి వలన సాధ్యమవుతుంది అంటే అందరూ కలిసి చేయవలసిన పని దానికనుగుణంగా మనము మన జీవన విధానాన్ని మార్చుకోవాలి అంటే మనమందరము పరిరక్షణ కోసము ఉద్యమించాలి . వాటిలో భాగంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సౌర విద్యుత్తు వాహనాలు వాడాలి, అలాగే వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి, ప్రజల అవసరాలకు పవన విద్యుత్తు సౌర విద్యుత్ ద్వారా అధిగమించాలి .భూగర్భ జలాల పెరుగుదలకు ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా చెట్లను నాటాలి. నీటిని వృధా చేయకుండా ప్రతిబొట్టును పొదుపు చేసుకునే అలవాటు చేసుకోవాలి .అడవులను నరకటం తగ్గించాలి ..వీటన్నిటికన్నా కూడా పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి. బాగా అర్థమయ్యేటట్లుగా వాటిని పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలి. రోడ్ల వెంట చెట్ల పెంపకం చేయాలి .గ్రామ ప్రాంతాలలో చెరువు గట్టుమీద ,చేల గట్ల మీద చెట్లను పెంచే అలవాటును చేసుకోవాలి ..ప్రతి ఇంటికి ఒక చెట్టు ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంట అనే నినాదం గట్టిగా గుర్తు వచ్చేటట్లుగా ప్రభుత్వము బాధ్యతలు తీసుకోవాలి. అని తెలియజేశారు .అలాగే ప్రసార సాధనాల ద్వారా అనగా టీవీలలో రేడియోలో ప్రజలకు అవగాహన కలిగించేట్లుగా కార్యక్రమాలు రూపొందించాలి. .ఈ కార్యక్రమంలో పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ మరియు ప్రిన్సిపాల్ పి,.డేనియల్ ,శ్రీలక్ష్మి అలాగే యోగ ఉపాధ్యాయులు వేదాంతం పార్థసారథి ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ , ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు జులై28వ తేదీ అనగా సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు మరియు ఉపన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్సిసి విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నినాదాలతో సెమినార్ నిర్వహించారు . ఈ



కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప . కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతి సంవత్సరం జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం దీని ఆంతర్యము ఏమిటంటే ప్రకృతి మీద ఆధారపడే మానవుడు తన భౌతిక అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేయడం తద్వారా మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాడు . వీటన్నిటికీ కారణము మన అవసరాల కోసము విచ్చలవిడిగా వాహనాలను ఆడటం వ్యవసాయ రంగంలో రసాయన కెరువులు క్రిమిసంహార మందులు అధికంగా ఉపయోగించడం పారిశ్రామిక రంగంలో వచ్చిన వ్యర్ధపదార్థాలు నీటిని గాలిని భూమిని కలుషితం చేయటం వల్ల ఈ ప్రకృతి నాశనం అవుతుంది అనే సత్యాన్ని మనము తెలుసుకున్నప్పుడే మన జీవితము సుఖ అనే సత్యాన్ని మరువకూడదు అని తెలిపారు అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్యదీప్తి విద్యార్థులను ఉద్దేశించి తెలుపుతూ విశ్వములో జీవరాశుల మొనగడకు మూలాధారం పంచభూతాలైన భూమి గాలి నీరు నింగి నిప్పు నేల వీటిని స్వార్థ ప్రయోజనాల కోసం కలుషితం చేసి తాను తీసిన గోతిలో తానే పడి నాశనం అవుతున్నాడు. అంటే పారిశ్రామికీకరణ పేరుతో పట్టణీకరణ పేరుతో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి అనే పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నాడు చేస్తే అది మనలను రక్షిస్తుంది అనే సత్యాన్ని మరిచిపోతున్నాడు అని తెలిపారు పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ ప్రతి సంవత్సరము జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం అందులో భాగంగా ఈరోజు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించారు ప్రకృతి పరిరక్షణ అనేది మాటలతో చేతల్లో చూపించి సాధించాలి అని తెలిపారు. అలాగే మన పాఠశాల ప్రిన్సిపాల్ పి. డేనియల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రకృతి పరిరక్షణ అనేది సమిష్టి కృషి వలన సాధ్యమవుతుంది అంటే అందరూ కలిసి చేయవలసిన పని దానికనుగుణంగా మనము మన జీవన విధానాన్ని మార్చుకోవాలి అంటే మనమందరము పరిరక్షణ కోసము ఉద్యమించాలి . వాటిలో భాగంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సౌర విద్యుత్తు వాహనాలు వాడాలి, అలాగే వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి, ప్రజల అవసరాలకు పవన విద్యుత్తు సౌర విద్యుత్ ద్వారా అధిగమించాలి .భూగర్భ జలాల పెరుగుదలకు ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా చెట్లను నాటాలి. నీటిని వృధా చేయకుండా ప్రతిబొట్టును పొదుపు చేసుకునే అలవాటు చేసుకోవాలి .అడవులను నరకటం తగ్గించాలి ..వీటన్నిటికన్నా కూడా పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి. బాగా అర్థమయ్యేటట్లుగా వాటిని పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలి. రోడ్ల వెంట చెట్ల పెంపకం చేయాలి .గ్రామ ప్రాంతాలలో చెరువు గట్టుమీద ,చేల గట్ల మీద చెట్లను పెంచే అలవాటును చేసుకోవాలి ..ప్రతి ఇంటికి ఒక చెట్టు ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంట అనే నినాదం గట్టిగా గుర్తు వచ్చేటట్లుగా ప్రభుత్వము బాధ్యతలు తీసుకోవాలి. అని తెలియజేశారు .అలాగే ప్రసార సాధనాల ద్వారా అనగా టీవీలలో రేడియోలో ప్రజలకు అవగాహన కలిగించేట్లుగా కార్యక్రమాలు రూపొందించాలి. .ఈ కార్యక్రమంలో పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ మరియు ప్రిన్సిపాల్ పి,.డేనియల్ ,శ్రీలక్ష్మి అలాగే యోగ ఉపాధ్యాయులు వేదాంతం పార్థసారథి ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ , ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్.అన్నవరం సొసైటీ అధ్యక్షుడు రామలింగేశ్వరరావు ప్రమాణస్వీకారం....

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలంలో రైతు ప్రభుత్వం పై ఆధారపడకుండా ఉండాలంటే సహకార రంగం బలోపేతంగా ఉండాల్సిన అవసరం ఉందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు



రైతాంగం ఆర్థిక ఉన్నత స్థాయికి ఎదుగుదలకు కోఆపరేటివ్ దొహదపడుతుందని అందుచేతనే సహకార రంగంలో సింగిల్ విండో విధానాన్ని తాను ప్రవేశపెట్టాననిసాయివేదిక ఫంక్షన్ హాలులో జరిగిన ఎస్ అన్నవరం సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వర రావు ప్రమాణస్వీకార కార్యక్రమంలో యనమల అన్నారు.వ్యవస్థపై నమ్మకం కలిగే విధంగా పాలక వర్గాలు పని చేయాలని ఆయన కోరారు.డీసీసీబీ చైర్మెన్ తుమ్మల బాబు కష్టకాలంలో క్లిష్టమైన బాధ్యతలు భుజానేసుకున్నారని డీసీసీబీ బ్యాంకును ఆర్థికంగా పురోభివృద్ధికి కృషి చేయగలరని యనమల ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ పై విసుర్లు వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పై యనమల రామకృష్ణుడు నిప్పులు చెరిగారు.తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని బెంగుళూరులో ప్యాలెస్ నిర్మించుకున్న జగన్ అతడి ఐదేళ్ళలో దొచుకున్న డబ్బంతా అక్కడే దాచి పెట్టారని యనమల ఆరోపించారు.ఆడబ్బును చూసుకునేందుకే ప్యాలెస్ లో మకాం పెట్టిన జగన్ మొక్కుబడి తంతుగా రాష్ట్రంలో పరామర్శలకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు అంతకు ముందు సొసైటీ అధ్యక్షుడిగా పోలిశెట్టి రామలింగేశ్వర రావు, డైరెక్టర్లు గా దారకొండ వెంకట రమణ, అనిమిరెడ్డి మల్లి బాబు ప్రమాణస్వీకారం చేశారు.మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అద్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో



డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు,తోట నగేష్ సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ కుసుమంచి శోభారాణి,నార్ల భువన సుందరి,కరపా అప్పారావు సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్,పెనుమచ్చ నాగేశ్వరరావు,అప్పన రమేష్ వెలగా వెంకట కృష్ణారావు, చోడిశెట్టి గణేష్, దండెం రామకృష్ణ, బోనం చినబాబు, అద్దేపల్లి బాలాజీ,గొర్లి అచ్చియ్యనాయుడు,కొయ్యా శ్రీను,మల్ల గణేష్ తమరాన సత్యనారాయణ, తమరాన రామకృష్ణ వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ

## - మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు

అక్షర విజేత విజయవాడ రూరల్ ప్రతినిధి



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్,పేదప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని పైడూరుపాడు గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు సోమవారం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయా? వివిధ పథకాల వల్ల లబ్ది చేకూరిందా..? లేదా..? అంటూ ఆరా తీశారు. తల్లికి వందనం, దీపం పథకం కింద సొమ్ము జమ అయిందా? అంటూ లబ్ధిదారులను



ప్రశ్నించారు. పింఛన్లు ప్రతి నెల సక్రమంగా అందుతున్నాయా? అంటూ అడిగారు.సంక్షేమ పథకాల అమలు వల్ల లబ్ధిదారులైన ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామంలో ఇళ్లస్థలాల సమస్య, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఏపీని అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి గ్రామస్తుల నుంచి ఘనస్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమి, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిళ్ళ నందూరు గ్రామంలో ప్రజా దర్బార్ కు విశేష స్పందన...

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలో జలవనరులను సద్వినియోగం చేసుకుని రైతాంగానికి సమృద్ధిగా సేద్యపునీటిని అందిస్తామని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.సీనియర్ నేత గాడి రాజబాబు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు బైలపూడి శ్రీరామ్మూర్తి,మాతిరెడ్డి బాపిరాజు అధ్యకతన బిళ్ళనందూరులో జరిగిన ప్రజా దర్బార్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల దివ్య ప్రజావినతులు స్వీకరించారు.ప్రధానంగా రెవిన్యూ,సర్వే, డ్రైనేజ్,వ్యక్తిగత అవసరాలకు సంబందించిన సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు.వాటిని పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఈప్రాంత అన్నదాతల కోసం రామరాజు ఆనకట్టను 19లక్షలతో స్థిరీకరిస్తున్నామని,బొండుగెడ్డపై కొత్తకట్టుకు 14 లక్షలు కేటాయించాలన్నారు.ఈపనులుపూర్తయితే రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, పెంటకోట భాస్కర సత్యనారాయణ, వెలగా వెంకట కృష్ణారావు గొర్లి అచ్చియ్య నాయుడు, దంతులూరి చిరంజీవి,పెనుమచ్చ నాగేశ్వరరావు సామినీడి కృష్ణార్జునుడు,నవాబు జానీ, అంకంరెడ్డి బుల్లి బాబు,రుత్తల శ్రీనివాస్,గాది రాము ఎర్రా చినసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మిగనూరు లో సత్యనారాయణ వ్రతం పూజా కార్యక్రమంలో పాల్గొన్న

## నియోజకవర్గ వైసిపి ఇంచార్జి బుట్టా రేణుక , బుట్టా శివ నీలకంఠ



అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్.ఎమ్.టి కాలనీలోని రవిచంద్ర సైకిల్ షాప్ వారి స్వగృహంలో 28 జూలై 2025న శ్రీ సత్యనారాయణ వ్రత పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పుణ్యకార్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక గ మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు వ్రతాన్ని శ్రద్ధగా అనుసరించి పూజా కార్యక్రమాన్ని తీర్చిదిద్దారు. పూజ అనంతరం స్థానికులతో స్వల్ప సంభాషణ జరిపి వారి అభివృద్ధి, సంక్షేమంపై ఆసక్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రుద్రాక్షల బజారి,రమేష్,గిరి,చాంద్ బాషా,రాజు,సుధాకర్,లక్ష్మన్న తదితరులు పాలుగోన్నారు.

# చంద్రబాబు నాయకత్వం వైసీపీవారికి మేలు చేస్తుంది -: ప్రత్తిపాటి





**- సుధీర్ఘకాలం ఆయన ముఖ్యమంత్రిగా ఉంటే పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రజలకు మంచి జరుగుతుంది :ప్రత్తిపాటి**

**- వైసీపీవారు గతంలో తమ నాయకుడిని నమ్మి ఎంత నష్టపోయారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి : ప్రత్తిపాటి.**

**- మారుతున్న రాజకీయాలకు అతీతంగా నాయకులు ప్రజలకోసం మారాలి :ప్రత్తిపాటి**

**- కొండవీడు కోటను ప్రపంచపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం : ప్రత్తిపాటి.**

అక్షర విజేత మైదవోలు, కొండవీడు

ప్రముఖ పర్యాటక కేంద్రం కొండవీడుకు ఈ నాలుగేళ్లలో పూర్వవైభవం తీసుకురావాలన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని, గత పాలకులు షో చేశారు తప్ప.. ప్రజలకు, రాష్ట్రానికి చేసిందేమీ లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.

ప్రజల గురించి పట్టించుకోని వారిని నమ్మి గతంలో ఎంత నష్టపోయారో, భూముల ధరలు ఎంత కోల్పోయారో ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా యడ్లపాడు మండలంలోని మైదవోలు, కొండవీడు, కొత్తపాలెం గ్రామాల్లో పర్యటించారు. కొండవీడు, మైదవోలులో రూ.24లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లు ప్రారంభించిన ప్రత్తిపాటి, కొత్తపాలెంలో మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే వైసీపీవారికి మేలు జరుగుతుంది

సుదీర్ఘకాలం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే టీడీపీవారితో పాటు వైసీపీ వారికి కూడా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి భూములధరలు పెరిగి అందరికీ మంచి ఆదాయం వస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి



పవన్ కల్యాణ్ దూరదృష్టితో ఆలోచించే చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారన్నారు. కొండవీడు సహా మండలంలోని పంచాయతీలన్నీ టీడీపీ, మిత్రపక్షాలు గెలవాలంటే అందరూ ఐకమత్యంతో పనిచేయాలన్నారు. కొండవీడులో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల వారి జీవితాలు బాగుపడాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. జగన్ గత ఐదేళ్లలో మీకు ఏం చేశాడో మీరే ఆత్మపరిశీలన చేసుకోవాలని.. ఇచ్చిందెంతో దోచుకున్నదెంతో ఆలోచించుకోవాలన్నారు. ఒక్కసారి అని నమ్మి ఓటేసినందుకు గ్రామాల్లో ఒక్క మంచిపని, ప్రజలకు ఉపయోపడే పని ఏమీ చేయలేదన్నారు. కొండవీడు ఉత్సవాలు రాష్ట్రస్థాయిలో నిర్వహించేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, చంద్రబాబు



నాయకత్వంలో కోటను ప్రపంచపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

మారిన రాజకీయాలకు అనుగుణంగా అందరూ మారాలి. ఆధిపత్య ధోరణి వదిలేసి, అభివృద్ధికోసం పనిచేయండి

15 ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే, ప్రజల జీవితాలే మారిపోతాయని, మన బిడ్డల భవిష్యత్ బాగుపడుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో టీడీపీ రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో మేలుచేసిందని, చేసింది చెప్పుకోలేకనే ఓడిపోయామన్నారు. దుర్మార్గపు పార్టీ మరలా అధికారంలోకి రాకుండా ఉండాలంటే నాయకులు వ్యక్తిగత ప్రయోజనాలు పక్కనపెట్టి, రాష్ట్రభవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. పేదరికం లేని సమాజం కోసమే చంద్రబాబు పీ-4 పథకాన్ని తీసుకొచ్చారన్నారు.



పంతాలు, పట్టింపులు లేకుండా మారిన రాజకీయాలకు అనుగుణంగా గ్రామ, మండల నాయకులు కూడా మారాలని ప్రత్తిపాటి సూచించారు. ఆధిపత్య ధోరణితో ఎవరూ బాగుపడరని, వారు నష్టపోవడంతో పాటు రాష్ట్రానికి కూడా నష్టం చేస్తున్నారన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, వీర రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నక్కా పోతురాజు, నక్క వెంకటేశ్వర్లు, షఫీ, శివకోటి, సిలారు, రత్నాల రంగారావు, దుర్గా రావు, రామారావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జగ్గాపురంలో వైసీపీకి షాక్

## -54 మంది జనసేనలోకి!


అక్షర విజేత జగ్గాపురం

ఎడ్లపాడు మండలం, జగ్గాపురం గ్రామానికి చెందిన 54 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ఆకర్షితులై, జనసేన నాయకుల సేవాభావాన్ని చూసి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. జనసేనతోనే గ్రామాల అభివృద్ధి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు పవన్ కళ్యాణ్ పరిపాలనకు ఆకర్షితులవుతున్నారని, ఆయన గ్రామీణ వ్యవస్థలను బలపరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సంపూర్ణ మద్దతు, సముచిత గౌరవం లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

**పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు**



తులసి రత్తయ్య, చౌడవరపు రామరావు, తెనాలి రాఘవరావు, తులసి జగన్మోహనరావు, తులసి సుబ్బారావు, తెనాలి సాంబాశివరావు, బత్తినేని వెంకటేశ్వర్లు, వేంగలశెట్టి అప్పారావు, భవిరిశెట్టి శ్రీహరినాథ్, పానకాల సుబ్బారావు, తులసి గోవర్ధనరావు, జెట్టి పవన్, బత్తినేని గోపి, తులసి లక్ష్మణనారాయణ, భవిరిశెట్టి సతయ్యనారాయణతో పాటు మరో 40 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చట్టాల త్రినాథ్, పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, మండల ఉపాధ్యక్షులు రామారావు, హనుమంతరావు, వీరాంజనేయులు, తోట నాని, సాంబ తదితరులు పాల్గొన్నారు.




# సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది.

**10:38 నిమిషాలైనా తెరుచుకొని సచివాలయ తలుపులు**

**-ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే అంటున్న ప్రజలు**




అక్షర విజేత,ప్యాపిలి:

ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించడానికి సచివాలయ వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తే సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నట్లు అవుతుందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . పట్టణంలోని కిందిగేరిలొని ఒకటవ , నాల్గవ సచివాలయాలు ఒకే బిల్డింగ్ లో ఉన్నాయి. సోమవారం 10 గంటల 38 నిమిషాలు అయినా కూడా సచివాలయాల తలుపులు తెరుచుకోకపోవడంతో ప్రభుత్వ సేవల కోసం వచ్చిన ప్రజలు వారి కోసం వేచి చూసి, అసహనం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా కూడా కొంతమంది సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని , దీనికంతటికి కారణం ఉన్నతాధికారుల పర్యవక్షణ లోపమేనని, అప్పుడప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన ఉన్నతాధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంతో సచివాలయ సిబ్బంది ఆడిందేఆట పాడింది పాటగా అన్నట్టుగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల వ్యాప్తంగా సచివాలయాలలో ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ లక్ష్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటి కార్యక్రమం

## చిలకలూరిపేటలో ఉత్సాహంగా పది, పద్దెనిమిదో వార్డుల్లో నిర్వహణ

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట..మాజీ మంత్రి విడుదల రజిని ఆదేశాల మేరకు చిలకలూరిపేటలో “బాబు షూరిటీ మోసం గ్యారెంటీ” కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం పది, పద్దెనిమిదో వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గత హామీలు, వాటి అమలు తీరుపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

10వ వార్డులో “బాబు షూరిటీ మోసం గ్యారెంటీ”

10వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ దరియా వలి, పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షుడు కందుల శ్రీకాంత్, తలహ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 10వ వార్డు ఇంచార్జ్ షేక్ జమీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ దరియా వలి ప్రజలకు “బాబు షూరిటీ మోసం గ్యారెంటీ” కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

18వ వార్డులో “బాబు షూరిటీ మోసం గ్యారెంటీ”

అలాగే, 18వ వార్డులో నిర్వహించిన “బాబు షూరిటీ మోసం గ్యారెంటీ” కార్యక్రమానికి పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ దరియా వలి, పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షుడు కందుల శ్రీకాంత్ తో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు జయ, వైస్ ప్రెసిడెంట్లు జాను, ఊస రమేష్, పార్టీ ట్రెజరరీ ఇర్రి రాఘవ, కొచ్చర్ల కిషోర్, ఎస్సీ సెల్ మైలరాజేష్, జాన్ సైదా, ఆముదాల అంజి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. 18వ వార్డు ఇంచార్జ్ షేక్ సాప సైదా వలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ దరియా వలి ప్రజలకు కార్యక్రమ ఉద్దేశాన్ని తెలియజేశారు. 18వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చంద్రబాబు నాయుడు హామీల వైఫల్యాలను తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల దృష్ట్యా తమ పార్టీకి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది.









# ప్రకృతిని మింగేస్తున్న పరిశ్రమలు



ఒంగోలు
మానవుడి ఆధునిక పోకడలు,సాంకేతిక అభివృద్ధి, రసాయన వ్యర్థ పరిశ్రమలు నేడు యావత్ ప్రకృతిని,పర్యావరణాన్ని మింగేస్తున్నాయని వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ప్రపంచ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ఇతరుల పై ఆధార పడకుండా పర్యావరణ పరిరక్షణ మనకు మనమే చేపట్టా లని పిలుపునిచ్చారు.నేడు క్రమేణా పరిశ్రమలు,వెంచర్లు పేరుతో వ్యవసాయ భూములు కనుమరుగు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగరాలు కాంక్రీట్ జంగల్ గా మారుతున్నాయి,అడవులు ఆక్రమణకు గురికా బడుతున్న పరిస్థితుల్లో జీవ వైవిధ్యం కోల్పోతున్నామనీ అన్నారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా వనం మనం కార్యక్రమంలో మొక్కలు నాటడం తోపాటు ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని ఆ దిశగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## దామా వారి అంకమ్మ దేవర కొలుపులు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







గుడ్లూరు :
గుడ్లూరు మండలం గుడ్లూరు పంచాయతీలో జరిగిన దామా వారి అంకమ్మ దేవర కొలుపుల కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం బోర్డు సభ్యులు గుర్రం మాల్యాద్రి,వడ్లమూడి సురేష్,అంజిబాబు,కోవూరు బ్రహ్మయ్య,మాదాల మాల్యాద్రి,అల్లం వెంకటేశ్వర్లు,చుండూరు ప్రసాద్, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు దామా వెంకటేశ్వర్లు, దామా సోమనాయుడు, దామా బ్రహ్మయ్య, దామా శ్రీనివాసులు, దామా రాములు, దామా రాము,దామా సురేష్, దామా వెంకట్రావు,పువ్వాడి వేణు, ఉమ్మనేని సుబ్బారావు, మేకల మాల్యాద్రి, మేకపోతుల రాఘవులు, చిత్తారి మల్లికార్జున,మద్దసాని కృష్ణ, జొన్నలగడ్డ రమణమ్మ, సింగమనేని పద్మ, తల్లపనేని పార్వతి ఇతర ముఖ్య నాయకులు, డిప్యూటీ డిఈఓ నరసింహారావు, ఎంఈఓ లు సుబ్బారెడ్డి, గోవర్ధన్, సిద్దార్థ స్కూల్ కరస్పాండెంట్ గొర్రెపాటిపాల్గొన్నారు గొర్రెపాటి రామారావు , ఉపాధ్యాయులు మక్కెన రమేష్, గొర్రెపాటి మధు, పొన్నగంటి వెంకటేశ్వర్లు, దామా కొండపనాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు, కొరివి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కలర్స్ మున్నా డాన్స్ 23వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

కావలి,
కావలి పట్టణం మొగల్ హబీబ్ బేగ్ షాదీ మందిర్ లో ఆదివారం రాత్రి '%=ాచీఖ చీ =ాాా%' డాన్స్ మాస్టర్ కలర్స్ మున్నా డాన్స్ 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడంతో సభా ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.డాన్సర్స్ తోఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన మున్న డాన్స్ మాస్టర్, కళాకారులు,వార్డు నాయకులు. అనంతరం మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.డాన్స్ మాస్టర్ మున్నా ఆధ్వర్యంలో జరిగిన డాన్స్ ప్రోగ్రాం ఎమ్మెల్యే తిలకించారు.ఎమ్మెల్యే మీద కంపోజ్ చేసిన స్పెషల్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహ్లాతులను ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కళాకారులను అభినందించి ఘనంగా సన్మానించారు..ఎమ్మెల్యే చేతుల మీదగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కలర్స్ మున్న డాన్స్ టీం..ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించిన మున్న డాన్స్ మాస్టర్..ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో పాల్గొంటాం చాలా సంతోషంగా ఉందని మున్న ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాడని కావలి నియోజకవర్గంలో ఉన్న కళాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.






# గీత దాటితే చర్యలే, రౌడీలకు హెచ్చరిక.... - ఎస్సై రామకృష్ణ.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఉత్తర్వుల మేరకు, ఆదివారం నాడు మండలం లోని రౌడీషీటర్లకు కోటనందూరు పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ హాజరైన రౌడీషీటర్ లను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక చర్యలైన అసాంఘిక చర్యలు, మాదకద్రవ్యాలు, భౌతిక దాడులు మరియు భూ ఆక్రమణలు జోలికి పోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రకటించారు . చెడు నడత గల వారిపై భౌతికంగాను, సాంకేతికపరంగాను నిరంతర నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తీవ్ర నేరాలకు పాల్పడిన వారిపై పిడి యాక్ట్ ప్రతిపాదనలు పంపుతున్నట్లుగాను, గీత దాటితే చట్టపరంగా ఉపేక్షించేది లేదని తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు తెలియజేశారు.

# ఎస్సి కార్పొరేషన్ దుకాణాలు పరిశీలన..




అక్షర విజేత. మాడుగుల
మేజర్ పంచాయతీ అయిన మాడుగులలో శ్రీ దేవి ఆడిటోరియం సమీపంలో వున్న ఎస్సీ కార్పొరేషన్ దుకాణాల మరమ్మత్తుల నిమిత్తం ఎస్సి కార్పొరేషన్ ద్వారా 5 లక్షలు రూపాయలు మంజూరు కాగా పనులు ప్రారంభమైన సందర్బంగా సోమవారం రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్.పనులను పరిశీలించారు వేగవంతం గా పనులు పూర్తి చేయాలని. సూచించారు. ఈ కార్యక్రమం లొ టీడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి మరువాడ ఈశ్వరరావు. ఎమ్మార్పిస్ మహిళ విభాగం నాయకురాలు టి లక్ష్మి పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ విగ్రహానికి స్థలం మంజూరు చేయాలి.



అక్షర విజేత మాడుగుల.
నియోజకవర్గ కేంద్రమైన మాడుగులలొ ఆంధ్రుల అన్న పూర్ణ డొక్కా సీతమ్మ విగ్రహం నిర్మించడానికి స్థలం మంజూరు చేయాలని అల్లూరి సీతారామరాజు యూత్ క్లబ్ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండల సత్యజిత్ రాయ్.( సతీష్ ) కోరారు సోమవారం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అన్న పదానికి నిర్వచనం డొక్కా సీతమ్మ అని అన్నారు కులమత బేధాలు లేకుండా ఆంధ్రులకి కడుపు నింపే. అన్నపూర్ణ గా డొక్కా సీతమ్మ పేరు గాన్చారని కొనియాడారు. అటువంటి డొక్కా సీతమ్మ విగ్రహానికి స్థలం మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం పాఠశాలల్లో వసతి గృహల్లో అన్న క్యాంటిన్లోడొక్కా సీతమ్మ
చిత్ర పటాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ విషయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్టు సతీష్ తెలిపారు.



# కొత్త కొట్టం గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సుపరిపాలనకు ఆకర్షితులవుతున్న వైకాపా శ్రేణులు తలుగుదేశం పార్టీలో చేరుతున్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కోటనందూరు మండలం కొత్తకొట్టాం గ్రామానికి వచ్చిన యనమల దివ్య సమక్షంలో పలువురు వార్డు మెంబర్లు,స్థానిక నాయకులు టీడీపీలో చేరారు.మాజీ సర్పంచ్ చిటికెల సత్యనారాయణ,అల్లు త్రిమూర్తులు ఆధ్వర్యంలో పారుపల్లి లోవమ్మ,కాపారపు వెంకటరమణ,రెడ్డి వీరబాబు, రెడ్డి దేముడు, రెడ్డి వెంకట రమణ,అడిగర్ల లింగమూర్తి,గొర్లి రమణ,లగుడు శ్రీను,కీర్తి లచ్చబాబు,దేవవరపు జోగారావు,అడిగర్ల దేవుడు, అడిగర్ల గజ్జి లెమ్ము, అడిగర్ల నానాజీ, రెడ్డి అప్పారావు,అడిగర్ల తాతీలు అడిగర్ల సోమన్నదొర రెడ్డి రమణమ్మ,కాపారపు సూర్య శేఖర్, పారుపల్లి సత్యవతి తదితరులు వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరారు.అనంతరంకూటమి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే యనమల ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ విజయాలు చెబుతూ కరపత్రాలు అందజేసారు ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య కొత్త కొట్టాం పై వరాల జల్లు కురిపించారు.కట్టు చెరువు వద్ద వంతెన నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మిస్తామని,ఖండీ ట్యాంక్ ఆధునీకీకరణ చేస్తామన్నారు సీనియర్ నేతలు గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్, పోతల సూరిబాబు దంతులూరి చిరంజీవి రాజు, వెలగా వెంకట కృష్ణారావు,పెనుమచ్చ నాగేశ్వరరావు, వాసం నాగేశ్వరరావు, నవాబు జానీ,
అంకం రెడ్డి బుల్లి బాబు,రుత్తల శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు

# జగన్నాధపురం మరియు కాకరపల్లి గ్రామాలలో రెండు కుటుంబాలు దత్తత తీసుకున్న సీఐ చెన్నకేశవరావు....




అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన %ూ%4 పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా, కోటనందూరు మండలంలోని అవసరమైన కుటుంబాలను పోలీస్ శాఖ అధికారులు దత్తత తీసుకుంటున్నారు.ఈ క్రమంలో తుని రూరల్ సర్కిల్ సీఐ శ్రీ చెన్నకేశవరావు గారు దిగువ పేర్కొన్న రెండు కుటుంబాలను దత్తత తీసుకున్నారు:1. గుడివాడ రమణ (వయసు: 62,)
(గ్రామం: జగన్నాధపురం, కోటనందూరు మండలం ,2. అల్లూరి పార్వతి (వయసు: 65)సదరు కుటుంబాలను ప్రత్యక్షంగా సందర్శించి వారి పరిస్థితిని సమీక్షించిన అనంతరం, ప్రభుత్వం అందించే పథకాలు, రేషన్లు, ఆరోగ్య పరిరక్షణ, మరియు వృత్తి ఆధారిత ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైకోటనందూరు టి. రామకృష్ణ గ్రామ పెద్దలు, సంబంధిత కుటుంబ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.పోలీసు శాఖ సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ, పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ ముందడుగు వేస్తోంది.

